జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



నిజామాబాద్ | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 220 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతిపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఇందిరమ్మ ఇళ్లలో గందరగోళం!

36 ఇళ్లకు 198 మంది దరఖాస్తులు.. అర్హులెవరో తేల్చేదెలా?

గతంలో ఇళ్లు పొందిన వారి పేర్లు జాబితాలో ఎలా?

పారదర్శకంగా విచారణ జరిపి అర్హులకే కేటాయించాలంటున్న లబ్ధిదారులు

ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి కేటాయిస్తే ఊరుకోం.. బాధితుల హెచ్చరిక

5

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

. . . శాంతి కమిటీ సమావేశంలో సీపీ, అదనపు కలెక్టర్

. . . అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు

. . . డీ.జే లపై నిషేధం అమలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. వినాయక చతుర్థి ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ జాతర సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు,మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో,భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా కృషి చేస్తామని అన్నారు. సీ.పీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావులు మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు అధికార యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా -

మిగతా2లో

## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

భద్రత, బందోబస్తు కోసం నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచనలు

గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, గణేష్ మండపాల నిర్వాహకులు భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో మండపాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకుని పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కోరారు. గణేష్ మండపాల నిర్వహణకు

- మిగతా2లో

## బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తోపులాట



**ప్రజాజ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్. సెప్టెంబర్ 8..**



బోధన్ పట్టణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మంగళవారం బోధన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు అనంతరం అదే సమయానికి

బీర్ ఆ ర్ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా చేరుకొని వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలుపరచలేదని దానిపై అంబేద్కర్ కి ఇవ్వటం కొరకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య తోపులాట జరిగింది వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు బి ఆర్ఎస్ పార్టీవారు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు సుదర్శన్ రెడ్డి డౌన్ డౌన్ అన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ వారు కెసిఆర్ డౌన్ డౌన్ కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రెండు పార్టీల వారు తోపులాటకు సిద్ధమయ్యారు అటు పోలీసు వారు రూలింగ్ పార్టీ వారికి సహకరిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ వారు వారు అంటున్నారు బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది పోలీసు వారు వచ్చి ఎక్కడవారినీ ఆ టు పంపియడంతో సమస్య సద్దుమణిగింది

## సారు ఇక్కడ జర చూడండి?

**డోంగ్లి సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)**

కామరెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని (హస్సా టాక్లి) గ్రామంలో నీటి కుండీ నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో పాకురు పేరుకుపోయి అధ్వానంగా మారింది.కుండీ చుట్టూ చెత్తాచెదారం, మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది.దోమల బెడద పెరిగి రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి కుండీని శుభ్రం చేయాలని కోరుతున్నారు.



# తెలంగాణ ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





వెయ్యి రోజుల్లో రేవంత్‌రెడ్డి సర్కార్ చేసింది శూన్యం
బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు.. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనను ఖండించిన బాజిరెడ్డి
కాంగ్రెస్‌లో కమిషన్లు.. పదవుల కోసం గుద్దులాట: మాజీ ఎమ్మెల్యే

**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 8:** 2023 శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా? అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజులు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీర్కూర్‌లో నిర్వహించిన 'కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా-- సమరభేరి' కార్యక్రమానికి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత బీర్కూర్‌కు చేరుకున్న ఆయనకు గ్రామ సర్పంచ్ ధర్మతేజ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చేలా చూడాలని కోరారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్నూరు కాపు సంఘం వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు.

**మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసు ప్రవర్తనపై ఆగ్రహం**

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనలో భాగంగా నల్ల దుస్తువులు ధరించి వచ్చిన సందర్భంగా పోలీసులు వారిని అడ్డుకున్నారని బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. సీనియర్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మిరెడ్డిల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆయన మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోకుండా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించాలని, మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రశ్నిస్తే కేసులా?**

శాసనసభలో జరిగిన ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆయనపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం సరికాదని బాజిరెడ్డి అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కూడా తప్పేనా? అని నిలదీశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపడుతుందనే భయంతోనే ఆ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు.

**రైతు బీమా, కల్యాణ లక్ష్మిపై విమర్శలు**

తెలంగాణలో గత ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బాజిరెడ్డి ఆరోపించారు. రైతు కుటుంబాలకు భరోసా కల్పించే రైతు బీమా, నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

గత ప్రభుత్వ హయాంలో రైతులు, పేదలు, మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వాటి విషయంలో స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు.

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పక్కన పెట్టారు**

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని బాజిరెడ్డి గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పక్కన పెట్టి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెరపైకి తెచ్చిందని విమర్శించారు. సొంత స్థలం ఉన్న లబ్ధిదారులు ఇళు నిర్మించుకుంటే రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఆర్థిక స్తోమత లేక కొందరు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేకపోతున్నారని పేర్కొన్నారు.

**కాళేశ్వరంపై కేసులు పెట్టే కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాళేశ్వరం సహా పలు ప్రాజెక్టులపై నాణ్యత లోపాల పేరుతో విచారణలు, కేసుల ప్రక్రియ కొనసాగిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బాజిరెడ్డి ఆరోపించారు. ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టులపై రాజకీయ కోణంలో కాకుండా వాస్తవాల ఆధారంగా వ్యవహరించాలని అన్నారు.

**పోచారంపై తీవ్ర విమర్శలు**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిపై కూడా బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ బీఫామ్‌పై గెలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి, కష్టకాలంలో కేసీఆర్ వెంట నిలవకుండా స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. ఆయన రాజకీయంగా తవ్వుకున్న గోతిలో ఆయనే పడ్డారని, ఇక ఆయనను ఎవరూ రక్షించలేరని వ్యాఖ్యానించారు.

**బాన్సువాడలో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని బాజిరెడ్డి గోవర్ధన్ జోస్యం చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గంలోనూ గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, ప్రజలు సరైన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మతేజ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుబేర్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రావు, మోచి గణేష్, డాక్టర్ బాలకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు క్యాకయ్యకు ఘన సన్మానం

రవీంద్రభారతిలో నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందనలు




**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 8:** బీర్కూర్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బీర్కూర్ గ్రామానికి చెందిన క్యాకయ్య బాన్సువాడ డివిజన్ జోనల్ స్థాయిలో ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు క్యాకయ్యను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఇంగ్లీష్ బోధనలో విశేష సేవలు అందిస్తున్నందుకు ఆయనను అభినందించినట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం బీర్కూర్ ప్రాంతానికే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాకయ్యకు తోటి స్నేహితులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు గౌడీ నర్సింలు, రామాంజనేయులు, శివరాం, సాయిలు తదితరులు పాల్గొని క్యాకయ్యను అభినందించారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని మంగళవారం భక్తులు స్వామి వారికి ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించారు. తదుపరి భక్తుల కొరకు ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రఘురాం చంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ వంశీ శర్మ, ఆలయ సహాయకులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## తాత మధు తమ పదవికి రాజీనామా చేయాలి



**డోంగ్లీ సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు తమ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డోంగ్లి మండలంలోని పెద్ద టాక్లి గ్రామ సర్పంచ్ కుమారుడు దళిత నాయకుడు,గైక్వాడ్ విలాస్ డిమాండ్ చేశారు. స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గంలో స్థాయి నిరసన కార్యక్రమం మంగళవారం పిట్లం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ నిరసన ఆందోళన కార్యక్రమానికి డోంగ్లి మద్నూర్ మండలాలకు చెందిన నాయకులు తరలి వెళ్లారు.

## సంక్షేమం, గ్రామాభివృద్దే ధ్యేయం మొఘ గ్రామ సర్పంచ్



**డోంగ్లీ సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తాందనీ డోంగ్లీ మండల పరిధిలోని మోగా గ్రామ సర్పంచ్ బస్వంత్ హాలే అన్నారు. మంగళవారం గ్రామస్తులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం, గ్రామాలభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు.సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లకీష్మకాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ రేషన్కార్డులు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంగ్రామ్ పటేల్, జిపిఓ రాజు, గ్రామ పెద్దలు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేరల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**గాంధారి, సెప్టెంబరు 8 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం నేరల్ గ్రామపంచాయతీ పరిధిలోని నేరల్, దుబ్బతండాలో మంగళవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు కార్డులు అందజేసినట్లు సర్పంచ్ దేవిసింగ్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆళ్ల చిన్నసాయిలు, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఏఎంసీ డైరెక్టర్ షేక్ అబ్బు, కారోబార్ గాఫుర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోలిలో ఐకేపీ భవన నిర్మాణానికి భూమిపూజ



**గాంధారి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ముధోల్లి గ్రామంలో ఐకేపీ భవన నిర్మాణానికి మంగళవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్, ముధోల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, నర్సాపూర్ సర్పంచ్ సాయిలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బల్గురి సుధాకర్‌రావు, బద్నాల లక్ష్మణ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గ్రామ సంఘం అధ్యక్షురాలు వనజ, గంగమణి, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, సీసీ కాశీనాథ్‌గౌడ్, వీఓఏలు స్వప్న, భార్గవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐకేపీ భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

క్రీడల ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి



**డోంగ్లీ సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఎదగాలనీ, మద్నూర్ మండల పేరును రాష్ట్రంలో నిలబెట్టాలని మద్నూర్ మేజర్ గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి అన్నారు. మండల స్థాయి క్రీడలను సర్పంచ్ విద్యాధికారి రాములు నాయక్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయనీ, చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని పేర్కొన్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి మద్నూర్ విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఈ పోటీలు రెండు రోజులు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో వాషింగ్ మిషన్ల పంపిణీ



**డోంగ్లి సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా మంజూరైన 40 మంది లబ్ధిదారులకు మంగళవారం మద్నూర్ పోస్ట్ ఆఫీస్ లో అధికారులు వాషింగ్ మెషీన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సేవలు సబ్ పోస్ట్మాస్టర్, గ్రామీణ డాక్ సేవకులు, సమక్షంలో నిర్వహించబడింది. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సంప్రదాయ వృత్తులు, చేతివృత్తుల పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు కళాకారులకు అవసరమైన పరికరాలు, శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవనోపాధిని మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో తుకారం తెప్పవార్, అజయ్ తమ్మేవార్, మాధవరావు, నాగేష్, నరేష్, శివాజీ, యోగేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ వృత్తి, జీవనోపాధికి ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు.

# శ్రావణమాస కుంకుమార్చన
# 1500 మంది సుహాసినిలతో ప్రత్యేక పూజలు..





**లోకకల్యాణం కోసం అమ్మవారికి ప్రార్థనలు**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. దేవాలయ పురోహితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో సుమారు 1500 మంది సుహాసినిలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించిన మహిళలు కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం మొత్తం మహిళా భక్తులతో కిటకిటలాడగా, భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం, పట్టణ యువజన సంఘం, వాసవాంబ సేవా కమిటీ, కుసుమ పుద్రిక మహిళల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేయడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా, కూర శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చరిత్రలో మొట్టమొదటిసారిగా సుమారు 1500 మంది మహిళలు ఒకేసారి శ్రావణమాస కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాల సమిష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకకల్యాణార్థం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని, రైతులు ఆనందంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. భక్తులందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణమాసంలో మహిళలు నిర్వహించే కుంకుమార్చనకు విశేష ప్రాధాన్యత ఉందని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా దేవాలయంలో మరిన్ని ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వలిపిశెట్టి భాస్కర్, అతిమాముల రమేష్ గుప్తా, మొగిలిపల్లి రమేష్, కుబీర్, పట్నం రమేష్, లచ్చు రమేష్ పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన సంఘం సభ్యులు, వాసవాంబ సేవా కమిటీ సభ్యులు, కుసుమ పుద్రిక మహిళల సంఘం ప్రతినిధులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించండి
## సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన ఆశా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అర్ధరాత్రి వేళ ఆశా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఆశా వర్కర్ల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆశా కార్యకర్తలకు రావాల్సిన ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్‌తో పాటు లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల విధులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలతో ఎన్‌సీడీ ఆన్‌లైన్ పనులు చేయించకూడదని, స్కూటం డబ్బాలు మోయించే విధానాన్ని నిలిపివేయాలని అన్నారు. అదేవిధంగా ఏఎన్‌సీ, పీఎన్‌సీ తదితర టార్గెట్లను రద్దు చేయాలని, ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు కల్పించాలని కోరారు. సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశా కార్యకర్తలకు ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 8న నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా నుంచి ఆశా కార్యకర్తలు బయలుదేరుతుండగా పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని చంద్రశేఖర్ తెలిపారు. రాత్రి అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున రెండు, మూడు గంటల సమయంలో ఆశా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు.

తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టేందుకు వెళ్తున్న మహిళా కార్మికులను అరెస్టు చేయడం అత్యంత విచారకరమని అన్నారు. ఆశా కార్యకర్తలు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.

ఆశా కార్యకర్తలైన జ్యోతి, కల్పన, మంజుల, శిరీష, లావణ్య తదితరులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి ప్రాంతాలకు చెందిన ఆశా కార్యకర్తలతో పాటు జిల్లావ్యాప్తంగా సుమారు 400 మంది ఆశా కార్యకర్తలు అరెస్టు అయిన వారిలో ఉన్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం అరెస్టుల ద్వారా ఆశా కార్యకర్తల ఉద్యమాన్ని అణచివేయాలని చూడకుండా, వెంటనే వారిని విడుదల చేసి వారి న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దళ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపానికి ఏర్పాటు
## భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు



**రామారెడ్డి, మండలం సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హిందూ దళ్ యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వినాయకుడి మండపం వద్ద హిందూ దళ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అందమైన రంగురంగుల ముగ్గులు పోసి మండపాన్ని సుందరంగా అలంకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించేందుకు యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మండపం పరిసరాలను పరిశుభ్రం చేసి, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అలంకరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా వినాయకుడి మండపం ముందు అందమైన ముగ్గులు పోయడంతో ఆ ప్రాంతం ఆకర్షణీయంగా మారింది. ఈ సందర్భంగా హిందూ దళ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. యువత అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణతో పాటు యువతలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. మండపం అలంకరణ, ముగ్గుల కార్యక్రమంలో హిందూ దళ్ యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే రోజుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# మేడిపల్లిలో మెరిసిన ఆణిముత్యం.. అనిల్‌కు ఘన సన్మానం
**నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన పోట్కూర్ అనిల్‌కుమార్**



**గాంధారి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పోట్కూర్ అనిల్‌కుమార్ ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో సిరిసిల్ల మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఎమ్మార్పీఎస్, బహుజన ఐక్యవేదిక, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. గాంధారి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పెద్దభూరి సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అనిల్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పెద్దభూరి సాయికుమార్ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన రిజర్వేషన్ ఫలితంగానే అనిల్‌కుమార్ ఎంబీబీఎస్ సీటు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన అనిల్‌కుమార్‌ను ఆయన తాతయ్య పోట్కూర్ సాయిలు ఎంతో కష్టపడి చదివించారని తెలిపారు. తాతయ్య కష్టానికి అనిల్ మంచి ఫలితాన్ని అందించి వైద్య విద్యలో సీటు సాధించడం గర్వకారణమన్నారు. మండలంలోని విద్యార్థులు అనిల్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ బంగారు శంకర్, గాంధారి ఏఎంసీ డైరెక్టర్ గాంధ్యటం బాలు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గాంధ్యటం సాయిలు, సీనియర్ నాయకులు పెద్దబురి గంగారం, గాంధారి పట్టణ అధ్యక్షుడు గడ్డమీద ప్రవీణ్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు బస శంకర్, పెద్దబురి సంగయ్య, సర్గాల సురేష్, సాయికృష్ణ, శంకర్, మద్దెల సురేష్, సుధా గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**డోంగ్లీ సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పాలనపై బీఆర్ఎస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మద్నూర్ మండలంలోని మేనూరు గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి మద్నూర్, డోంగ్లి బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలుపరుస్తామని హామీ ఇచ్చి రాష్ట్ర ప్రజలకు మోసం చేసిందని విమర్శించారు. అధికారం చేపట్టి 1000 రోజులు అవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారనీ మండిపడ్డారు. వెంటనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్నూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్, డోంగ్లి మండల పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ పటేల్, మద్నూర్ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ పటేల్, రెశీడు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# గౌరారంలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
**పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**





**గాంధారి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల నూతన గృహ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామానికి చెందిన బైరీ కాశమణి, చింతకింది సంగవ్వ తదితర లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు జీవితకాల స్వప్నమని, ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమన్నారు. ఇల్లు కేవలం నాలుగు గోడలు కాదని, కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్‌పై భరోసా కల్పించే చిరునామా అని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనం అందేలా కృషి చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు నిర్మాణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సహకారంతో గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ-అనిల్, పీఏసీఎస్ డైరెక్టర్ కమ్మరి సంగమేష్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేల్దే లక్ష్మణ్, గ్రామ అధ్యక్షుడు శంకర్, యూత్ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గ్రామ సెక్రటరీ తాడ్వాయి సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని

## ఆర్డీఓ ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాస్ రావు





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -8(ప్రజా జ్యోతి )** ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాస్ రావు కోరారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్ మాట్లాడుతూ...వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగా కుండా శాంతి యుత వాతావరణంలో జరుపుకోని ఆదర్శంగా ఉండాలని సూచించారు.ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల చెప్పిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం కార్యక్రమం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టుకోవద్దని సూచించారు .ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. మండపాల ఏర్పాట్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు నిరంతరం గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్కుట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరు కలిసిమెలిసి పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు మాత్రమే పెట్టుకోవాలని, డిజె సౌండ్ అను నిషేధించడం జరిగిందని స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తి పాటలు భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం విల్లివిరిసేలా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి ఆపోహాలు వాదంతులను నమ్మకూడదని ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక ఉంటుందని ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ... సాధ్యమైనంతవరకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించేలా యువతను ప్రోత్సహిస్తూ పర్యావరణ హితానికి పాటుపడాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాటితే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన పరుగుతామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, సీఐ రాజారెడ్డి, డి ఎల్ పి ఓ సురేందర్, ఎస్సై రాజు, వివిధ మండలాల ఎస్సైలు, ప్రజా ప్రతినిధులు గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఆదిత్య సోమయాజి

# పాదం, మడమ నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు

ఆధునిక చికిత్సా విధానాలతో వేగవంతమైన కోలుకునే అవకాశం

ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే శాశ్వత వైకల్యానికి అడ్డుకట్ట

డాక్టర్ ఆదిత్య సోమయాజి, కన్సల్టెంట్ ఫుట్ అండ్ యాంకిల్ సర్జన్, యశోద హాస్పిటల్స్




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** పాదం, మడమలకు సంబంధించిన సమస్యలు సమాజంలో చాలా సాధారణంగా కనిపిస్తున్నప్పటికీ, నొప్పి తీవ్రరూపం దాల్చే వరకు చాలామంది వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన కన్సల్టెంట్ ఫుట్ అండ్ యాంకిల్ సర్జన్ డాక్టర్ ఆదిత్య సోమయాజి తెలిపారు. పాదం లేదా మడమ నొప్పిని సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య సోమయాజి మాట్లాడుతూ మడమ నొప్పి, తరచూ బెణకడం, పాదం ఆకృతిలో మార్పులు, క్రీడల సమయంలో అయ్యే గాయాలు, మధుమేహం కారణంగా వచ్చే పాద సమస్యలను కేవలం వయస్సు పెరగడం వల్ల వచ్చే సహజమైన మార్పులుగా భావించి వదిలేయకూడదని సూచించారు. ప్రారంభ దశలోనే నిపుణులైన వైద్యులను సంప్రదించి సరైన చికిత్స తీసుకుంటే సమస్య మరింత తీవ్రం కాకుండా నివారించవచ్చని తెలిపారు. సకాలంలో చికిత్స పొందడం ద్వారా శాశ్వత వైకల్యాన్ని కూడా అడ్డుకోవచ్చని పేర్కొన్నారు.

**ఖచ్చితమైన నిర్ధారణతో మెరుగైన చికిత్స**

పాదం, మడమ సమస్యల చికిత్స రంగంలో ఆధునిక వైద్య సాంకేతికతలు గణనీయమైన పురోగతి సాధించాయని డాక్టర్ ఆదిత్య సోమయాజి తెలిపారు. అధునాతన స్కానింగ్ పద్ధతుల ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే ఖచ్చితంగా గుర్తించే అవకాశం ఉందని చెప్పారు. రోగి సమస్య తీవ్రత, ఆరోగ్య పరిస్థితి, జీవనశైలిని పరిగణనలోకి తీసుకుని వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించవచ్చని వివరించారు.

**చిన్న కోతలతో శస్త్రచికిత్సలు**

గతంతో పోలిస్తే ప్రస్తుతం అనేక పాదం, మడమ శస్త్రచికిత్సలను కనీస కోతలతో నిర్వహించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఆధునిక మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ విధానాల ద్వారా చిన్న కోతలతోనే చికిత్స అందించవచ్చని చెప్పారు. దీంతో రోగులకు నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగులు తక్కువ సమయంలోనే తమ సాధారణ జీవన విధానంలోకి తిరిగి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**3డీ ప్రింటింగ్, అత్యాధునిక ఇంప్లాంట్ల వినియోగం**

వైద్య రంగంలో 3డీ ప్రింటింగ్ సాంకేతికత, అత్యాధునిక ఇంప్లాంట్ల వినియోగం పాదం, మడమ చికిత్సలో కొత్త అవకాశాలను కల్పిస్తోందని డాక్టర్ ఆదిత్య సోమయాజి తెలిపారు. క్లిష్టమైన ఎముక విరుగుళ్లు, పాదాల వైకల్యాలు, ఎముక లోపాలు వంటి సమస్యలకు ఆధునిక సాంకేతికతల సహాయంతో సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని చెప్పారు. రోగి సమస్యకు అనుగుణంగా అత్యాధునిక ఇంప్లాంట్లను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

**తీవ్రమైన సమస్యలకు యాంకిల్ జాయింట్ మార్పిడి**

మడమ కీళ్లకు సంబంధించిన తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఆధునిక చికిత్సా విధానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కీళ్లను సాధ్యమైనంత వరకు కాపాడే శస్త్రచికిత్సా విధానాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అయితే తీవ్రమైన సమస్యలు ఉన్న రోగులకు అవసరాన్ని బట్టి యాంకిల్ జాయింట్ రీప్లేస్‌మెంట్ ద్వారా తిరిగి సాధారణ నడకకు చేరువ చేసే అవకాశం ఉందని వివరించారు.

**ఫిజియోథెరపీతో వేగవంతమైన పునరావాసం**

శస్త్రచికిత్స లేదా ఇతర చికిత్సల అనంతరం సరైన పునరావాసం కూడా అత్యంత ముఖ్యమని డాక్టర్ ఆదిత్య సోమయాజి తెలిపారు. ఆధునిక ఫిజియోథెరపీ పద్ధతుల సహాయంతో రోగులు త్వరగా కోలుకుని తమ రోజువారీ పనులు, ఉద్యోగం, క్రీడా కార్యక్రమాల్లోకి తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. చికిత్సతో పాటు వైద్యుల సూచనలను పాటించడం, సరైన వ్యాయామాలు చేయడం కూడా కోలుకునే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

**సరైన చెప్పులు ధరించాలి**

పాదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరైన సైజు, మంచి సపోర్ట్ కలిగిన చెప్పులు లేదా షూలను ధరించాలని తెలిపారు. బిగుతుగా ఉండే లేదా సరైన సపోర్ట్ లేని పాదరక్షలను ఎక్కువకాలం ఉపయోగించడం వల్ల పాదాలు, మడమలకు సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మధుమేహంతో బాధపడుతున్న వారు తమ పాదాలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. చిన్న గాయం, వాపు, రంగు మారడం లేదా నొప్పి వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

చిన్న నొప్పిని నిర్లక్ష్యం చేయడం పెద్ద సమస్యకు దారితీయవచ్చని, సరైన సమయంలో వైద్య సలహా తీసుకోవడం ద్వారా పాదం, మడమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని డాక్టర్ ఆదిత్య సోమయాజి సూచించారు.

# అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే మదన్ మోహన్**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రజారోగ్య సంబంధిత పనులను నిర్ణీత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎమ్మెల్యే మున్సిపల్ ప్రజారోగ్య శాఖకు సంబంధించిన ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అమృత్ పథకం పనులు, వాటర్ బాడీ రిజువెనేషన్ (నీటి వనరుల పునరుద్ధరణ) పనులు, సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, మున్సిపల్ అభివృద్ధి పనులు, ఎస్డీఎఫ్ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్షించారు. పనుల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ లో ఉన్న అంశాలపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి పనికి నిర్దేశించిన గడువును పాటిస్తూ, నాణ్యతలో రాజీ లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కాంట్రాక్టులను రద్దు చేయడానికి కూడా వెనుకాడవద్దని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోనే అన్ని పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ మరియు ప్రజారోగ్య శాఖ అధికారులు హామీ ఇచ్చారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యార్థి మృతి

రాయల్ దాబా వద్ద రోడ్డు ప్రమాదం..

విద్యార్థి దుర్మరణం గుర్తు తెలియని వాహనం

ఢీకొట్టడంతో ఘటన తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్నేహితులతో కలిసి బైక్‌పై నిజామాబాద్‌లోని ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌కు చెందిన ఉప్పునూతల నందు (20) విద్యార్థిగా చదువుకుంటున్నాడు. నందు తన స్నేహితులతో కలిసి బైక్‌పై నిజామాబాద్‌కు ఓ ఫంక్షన్ నిమిత్తం వెళ్లాడు. అనంతరం ఫంక్షన్ ముగిసిన తర్వాత స్నేహితులతో కలిసి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలోని రాయల్ దాబా వద్ద వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో నందుకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. యువ విద్యార్థి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి దాస్ ఈరోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం వివరాలపై విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# దేవునిపల్లి పాఠశాలలో ఘనంగా 'రీడ్ ఏ థాన్' కార్యక్రమం

చదవడం ద్వారా ప్రతి విద్యార్థి గొంతుకు ప్రాధాన్యం కల్పించడమే లక్ష్యం



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వారి ఆలోచనలకు, భావాలకు స్వేచ్ఛగా వ్యక్తీకరణ కల్పించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు 'రీడ్ ఏ థాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా 'నా మాటలు -- నా కథ' రీడింగ్ కార్యక్రమంలో భాగంగా 'సెలబ్రేటింగ్ ఎవరీ చైల్డ్ వాయిస్' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన కథ, పుస్తకం, వార్తాపత్రిక లేదా మ్యాగజైన్‌ను చదివి, అందులోని అంశాలను స్వయంగా అర్థం చేసుకుని తన మాటల్లో ఇతరులకు వివరించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్ తెలిపారు.

విద్యార్థుల్లో చదవడంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారి భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వ్యక్తీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. చదివిన విషయాన్ని కేవలం గుర్తుంచుకోవడమే కాకుండా, దానిని అర్థం చేసుకుని సొంత మాటల్లో చెప్పగలిగే నైపుణ్యం ప్రతి విద్యార్థిలో పెరగాలని అన్నారు.

'నా మాటలు -- నా కథ' కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి చిన్నారి గొంతుకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో 'సెలబ్రేటింగ్ ఎవరీ చైల్డ్ వాయిస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమకు నచ్చిన కథలు, పత్రికలు, మ్యాగజైన్‌లను చదివి వాటి సారాంశాన్ని తమదైన శైలిలో వివరించారు. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీశైలం, రాజు, అశోక్, నీలిమ, కరుణ, సుష్మ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో షాద్ నగర్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -8(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో షాద్ నగర్ ఎమ్మెల్యేపై ఎల్లారెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రానురాను కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మితిమీరిపోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు మంత్రులు వారి యొక్క మాట తీరు మితిమీరిపోతున్నాయని హద్దు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదని భరాసా శ్రేణులు తీవ్రగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య బారాస అధినేత కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఆయన చావు కోరుకుంటున్నానని బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటు అని వారన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై ఫిర్యాదు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి బారాస పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినటువంటి కెసిఆర్ గారి చావు కోరడం సరైన పద్ధతి కాదని దీనివలన కేసీఆర్ గారి ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇలాంటి వాక్యాలు చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన అన్నారు కేసీఆర్ గారి పై చేసిన వ్యాఖ్యలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, శ్రవణ్, సాయిలు, బబ్లు,నాగం రాజయ్య, ఇమ్రాన్,బర్కత్, అజయ్, పాండు,పృథ్వీరాజ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ ఇంటిమేషన్ విధానం కేవలం మండపాల వివరాలను ముందస్తుగా పోలీసు శాఖకు తెలియజేయడం కోసమేనని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వాహకులు అందించే వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో గణేష్ మండపాల వద్ద అవసరమైన భద్రత, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. గణేష్ మండపాల వివరాల ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదుకు ఎటువంటి రుసుము లేదని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ముందుగా కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్ ద్వారా పోలీసు శాఖ పోర్టల్‌లో మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం దరఖాస్తుకు సంబంధించిన వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందించాలని తెలిపారు. గణేష్ మండపాల వివరాలను నమోదు చేసుకోవడానికి పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్‌ను నిర్వాహకులు వినియోగించుకోవాలని సూచించారు.

ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలి

గణేష్ మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజా రవాణా, అత్యవసర సేవలకు సంబంధించిన అంబులెన్స్, అగ్నిమాపక, ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవడంతో పాటు విద్యుత్ శాఖ అనుమతి పత్రాలతోనే విద్యుత్ కనెక్షన్లు పొందాలని తెలిపారు. ప్రతి గణేష్ మండపం పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని పేర్కొన్నారు. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండప కమిటీ సభ్యుల వివరాలు, బాధ్యత వహించే నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

మండపాల వద్ద 24 గంటల పాటు కనీసం నలుగురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ప్రతిమను ఏర్పాటు చేసే ప్రదేశంలో నాణ్యమైన షెడ్డు నిర్మించడంతో పాటు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు**

అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రతి మండపం వద్ద ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటితో కూడిన డ్రమ్ములు, ఇసుక వంటి అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన సంఖ్యలో వాలంటీర్లను నియమించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

**డీజేలకు పూర్తిగా నో...**

గణేష్ మండపాల్లో, శోభాయాత్రల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ అనుమతితో మాత్రమే చిన్న స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలని సూచించారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని పేర్కొన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, అసభ్యకర నృత్యాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు నిర్వహించడం, మనోభావాలను దెబ్బతీసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కూడా నిషేధమని హెచ్చరించారు.

అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి

గణేష్ మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక, ఇతర కార్యక్రమాల వివరాలను పోలీసులకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు. దీంతో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను మండపాలకు చేరుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిమజ్జన శోభాయాత్రను మధ్యాహ్నం నుంచే ప్రారంభించి, పోలీసు శాఖ నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనం రోజుల్లో నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. శోభాయాత్రల వల్ల ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లకూడదని, ఇతరులను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని తెలిపారు. శోభాయాత్రల సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

**వదంతులు నమ్మవద్దు.. మహిళల భద్రతకు ప్రాధాన్యం**

సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రూమర్లు, వదంతులను ప్రజలు నమ్మవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఏదైనా సందేహం లేదా అనుమానాస్పద సమాచారం వచ్చినప్పుడు సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని సూచించారు.

మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రల్లో మహిళలు, చిన్నపిల్లలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలని, వాహన డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

పోలీసు పర్యవేక్షణకు సహకరించాలి

ప్రతి గణేష్ మండపం వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీసు శాఖ సిబ్బంది మండపాలను పర్యవేక్షిస్తారని, వారికి మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

పోలీసు శాఖ సూచించిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర కోరారు. ప్రజలందరి సహకారంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించవచ్చని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లలో గందరగోళం!



**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 8:** బీర్కూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కొన్ని ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ.. ఇంకా సొంత ఇల్లు లేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో ఉండటంతో మిగిలిన ఇళ్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అప్పటి శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ద్వారా బీర్కూర్‌లో సుమారు 300 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 36 జీం2 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఏకంగా 198 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 91 దరఖాస్తులను పరిశీలించినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన ఇళ్లను లాటరీ పద్ధతిలో కేటాయిస్తామని అధికారులు పేర్కొనడంతో పలువురు దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మూడేళ్లుగా ఎదురుచూపులు..**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని దాదాపు మూడేళ్లు గడుస్తున్నా తమకు ఇళ్లు కేటాయించలేదని పలువురు నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల కోసం ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**గతంలో ఇళ్లు పొందిన వారి పేర్లు ఎలా?**

ఇళ్ల కేటాయింపు కోసం రూపొందించిన జాబితాలో గతంలో పోచారం కాలనీ, ఇందిరా కాలనీల్లో ఇళ్లు పొందిన వారి పేర్లు కూడా ఉన్నాయని దరఖాస్తుదారులు ఆరోపించారు. ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి మరోసారి ఇళ్లు కేటాయిస్తే నిజమైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కేవలం దరఖాస్తుల ఆధారంగా కాకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, ప్రతి కుటుంబం ఆర్థిక పరిస్థితి, సొంత ఇల్లు ఉందా లేదా అనే అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇళ్లు పొందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన నిరుపేదలను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు.

**'ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి ఇస్తే ఊరుకోం'**

"ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తే ఊరుకునేది లేదు. నిజమైన నిరుపేదలకు మాత్రమే ఇళ్లు దక్కాలి" అంటూ పలువురు లబ్ధిదారులు స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా అర్హత ఆధారంగా ఎంపిక చేయాలని కోరారు. లబ్ధిదారుల ఆందోళనపై స్పందించిన తహసీల్దార్ అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ నిరసనను విరమించారు. 36 ఇళ్లకు 198 దరఖాస్తులు రావడంతో.. ఒక్కో ఇంటికి పోటీ పడుతున్న దరఖాస్తుదారుల్లో అర్హులెవరో అధికారులు నిర్వహించే విచారణలోనే తేలనుంది.

# కామారెడ్డి మండల సమీక్ష సమావేశం గురువారం

# అభివృద్ధి కార్యక్రమాలు,

ఏం పి డి ఓ హెప్సిబ రాణి

ప్రభుత్వ పథకాలపై సమగ్ర సమీక్ష

ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహణ

ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించేందుకు ఈ నెల 10వ తేదీ గురువారం కామారెడ్డి మండల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, హెప్సీబా రాణి ఎంపీపీ తెలిపారు. కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి సమీక్షించనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టే అంశంపై కూడా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశానికి మండల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై తమ శాఖలకు సంబంధించిన వివరాలను సమర్పించాలని కోరారు. మండల అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలు విషయంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.



అదేవిధంగా కామారెడ్డి మండల పరిధిలోని సమస్త పాత్రికేయ మిత్రులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ సమావేశాన్ని గమనించి హాజరై కార్యక్రమాన్ని కవర్ చేయాలని ఎంపీడీవో, ఎంపీపీ కామారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మండలానికి సంబంధించిన ముఖ్యమైన అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై జరిగే ఈ సమీక్ష సమావేశానికి మీడియా ప్రతినిధులు సహకరించాలని వారు కోరారు.

# మద్నూర్‌లో విశ్వకర్మ యోజన కింద 40 మందికి వాషింగ్ మెషీన్ల పంపిణీ!



**మద్నూర్ ప్రతినిధి 08 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )** మద్నూర్ (కామారెడ్డి ) ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో భాగంగా మద్నూర్ పోస్టాఫీస్‌లో 40 మంది లబ్ధిదారులకు వాషింగ్ మెషీన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు అండగా నిలిచి, వారి జీవనోపాధిని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమంలో మద్నూర్ మండల అధ్యక్షులు తుకారాం, సర్పంచ్ మాధవ్‌తో పాటు తమ్మీవర్ అజయ్, శివ, శివన్న, యోగేష్, నరేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే సబ్ పోస్ట్ మాస్టర్, గ్రామీణ డాక్ సేవకులు (+ఋా) కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు వాషింగ్ మెషీన్లను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా కృషిచేయాలనిఈసందర్భంగా వారు పేర్కొన్నారు. వాషింగ్ మెషీన్ల పంపిణీతో లబ్ధిదారుల వృత్తికి మరింత తోడ్పాటు లభించి,ఆర్థికంగా అభివృద్ధిచెందేందుకు దోహదపడుతుందనిఆకాంక్షించారు.

# తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి. నాగభూషణం ముదిరాజ్ నియామకం..



**మద్నూర్ ప్రతినిధి సెప్టెంబర్ 08: (ప్రజాజ్యోతి )** తెలంగాణ ముదిరాజ్ సంఘంలో కీలక నియామకం జరిగింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి. నాగభూషణం ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. జగన్మోహన్ రావు ముదిరాజ్ అధికారికంగా నియామక పత్రాన్ని జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, ముదిరాజ్ సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా నాగభూషణం ముదిరాజ్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాలు, సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, సమాజ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగభూషణం ముదిరాజ్ కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ముదిరాజ్ సమాజంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషి చేయాలని సంఘం నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా పి. నాగభూషణం ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కె. జగన్మోహన్ రావు ముదిరాజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని, సంఘం ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజంలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే యువతను సంఘ కార్యక్రమాల్లో మరింత భాగస్వాములను చేయడం, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి నాయకత్వంతో కలిసి పనిచేస్తానన్నారు. నాగభూషణం ముదిరాజ్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి దక్కడంపై ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తెలంగాణ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, ముదిరాజ్ సమాజ సంక్షేమానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ

**కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి: అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ద్రౌపది బాయ్**



**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 08:** బీర్కూర్ మండలంలోని బరంగెడ్గి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ద్రౌపది బాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ద్రౌపది బాయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై దృష్టి సారించి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి అవసరాలపై కూడా ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజుల సంతు, మారుతీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటాలపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ శుభ్రత




గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం అభినందనీయం

పంచాయతీ పాలకవర్గంతో కలిసి అభివృద్ధి పనుల్లో చురుకైన పాత్ర

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని కోటాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడడం, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి తదితర వ్యర్థాలను తొలగించి కాలువలను శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, ఉప సర్పంచ్ బచ్చగారి గోపాల్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని డ్రైనేజీ శుభ్రత పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రధాన కాలువలతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాంతాలను గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనులను చేపట్టారు. వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యల్లో భాగంగా కాలువలను శుభ్రం చేసినట్లు తెలిపారు.

యువత చొరవతో మరింత ఉత్సాహంగా కార్యక్రమాలు

కోటాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో గ్రామ యువత ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. గ్రామంలో ఏ కార్యక్రమం చేపట్టినా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పంచాయతీ పాలకవర్గానికి అండగా నిలుస్తున్నారు. డ్రైనేజీ శుభ్రత కార్యక్రమంలోనూ యువత ఉత్సాహంగా పాల్గొని పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరించారు.

గ్రామ అభివృద్ధి అనేది కేవలం గ్రామ పంచాయతీ పాలకవర్గం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యంతోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని యువత చాటిచెబుతోంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం, పచ్చదనం, రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీ కాలువల శుభ్రత వంటి కార్యక్రమాల్లో యువత ముందుండి పనిచేయడం గ్రామస్థుల్లో సైతం అవగాహన పెంచుతోంది.

పంచాయతీ--యువత సమన్వయంతో అభివృద్ధి

గ్రామ పంచాయతీ పాలకవర్గం, యువత కలిసి పనిచేస్తుండటంతో కోటాలపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపందుకుంటోంది. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు పంచాయతీ పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుండగా, ఆయా కార్యక్రమాలకు గ్రామ యువత సహకారం అందిస్తోంది.

గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంతో పాటు మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చోట శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పంచాయతీకి సహకరించాలని కోరారు.

గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

కోటాలపల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ కోరారు. గ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రజలు, యువత నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. పంచాయతీ పాలకవర్గం, యువత, గ్రామస్థులు సమష్టిగా కృషి చేస్తే గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సేవలు అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పంచాయతీ చేపట్టే పారిశుద్ధ్య, పచ్చదనం, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కొనసాగించాలని ఆకాంక్షించారు.

కోటాలపల్లి గ్రామంలో పంచాయతీ పాలకవర్గం, యువత సమన్వయంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు.

## గర్గుల్‌లో యువతి మృతి.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన స్రవంతి (25) మంగళవారం తన తల్లిదండ్రుల ఇంట్లో మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. స్థానికుల వివరాల ప్రకారం, గర్గుల్ గ్రామానికి చెందిన స్రవంతి సుమారు సంవత్సరం క్రితం అదే గ్రామానికి చెందిన ప్రేమ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. కాగా, మంగళవారం స్రవంతి తన తల్లి ఇంటికి వచ్చిన సమయంలో ఇంట్లో ఎవరూ లేని పరిస్థితుల్లో ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై స్రవంతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం తెలియనున్నాయి.

## సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు

--పట్టుమని పది గంటలు కరెంటు రావడం లేదు

--రైతుల ఆందోళన



**సదాశివనగర్, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో మంగళవారం సబ్ స్టేషన్ వద్ద విద్యుత్తు సమస్యపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న సదాశివనగర్ సిఐ పోలీస్ తన సిబ్బందితో సబ్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. రైతులను సమాధానపరిచి సంబంధిత ట్రాన్స్కో ఏయిని గంగాధర్. ను పిలిపించి రైతులతో విద్యుత్ సమస్యపై మాట్లాడించారు. రోజుకు పట్టుమని 10 గంటలు కూడా కరెంటు రావడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు ఆ పది గంటల్లో కూడా మధ్యలో ఎల్సి ఇచ్చి ఆ లోటును భర్తీ చేయకపోవడం వల్ల చేతికొచ్చే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ట్రాన్స్కో సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని విద్యుత్ అంతరాయం జరుగుతే మరమ్మతులు చేయడానికి గంటల తరబడి రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఒకవైపు పకృతి కన్నెర్ర చేస్తుండగా మరోవైపు ప్రభుత్వం కూడా విద్యుత్తు సరఫరా చేయలేకపోవడం వల్ల తమ తమ పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు కిందిస్థాయి సిబ్బంది పై ఏ ఈ గంగాధర్ కు అడ్మినిస్ట్రేషన్ లేకపోవడం వల్ల కిందిస్థాయి సిబ్బంది సరిగా పనిచేయడం లేదని రైతులు చెప్పుకొచ్చారు. చిన్న సమస్య వచ్చినా లైన్మెన్ లైన్ ఇన్స్పెక్టర్ లు స్పందించడం లేదన్నారు మరోవైపు ఓవర్ లోడ్ వల్ల ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే రిపేరు చేయడంలో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు తనకు పది రోజు ఇవ్వాలని ఆ లోపు కింది స్థాయి సిబ్బందిని కంట్రోల్ చేస్తానని ఏ ఈ చెప్పారు. తమ పంటలు కాపాడుకోవడానికి రోజుకు 18 గంటలు కరెంటు సప్లై చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు రైతుల ఆందోళన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు పాల్గొని రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఆరుగాలం క్షమించే అన్నదాతలకు విద్యుత్ కోతల పేరిట ఇబ్బందులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా సూచించారు.

## జిల్లాలో ఎక్సైజ్ అధికారులు బదిలీలు

-- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు కామారెడ్డి జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారని ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు అధికారులు నియమితులయ్యారని ఆయన పేర్కొన్నారు. బదిలీపై వచ్చిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి:

బి. శ్రీనివాస్ -- ఏపీఈఎస్, కామారెడ్డి
కె. పోశెట్టి -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి
ఎం.డి. అక్బర్ హుస్సేన్ -- పీఅండ్ఈఐ, సీపీ సలాబత్‌పూర్
వై. సర్వేశ్వర్ రావు -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ దోమకొండ
జి. లావణ్య సంధ్య -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బాన్సువాడ
వినోద్ రాథోడ్ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద
చ. మంగమ్మ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ ఎల్లారెడ్డి
వి. శ్రీనివాసులు -- పీఅండ్ఈఐ, డీటీఎఫ్ కామారెడ్డి
టి. కిరణ్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి
కె. విజయ సిద్ధార్థ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి
ఎం.డి. షఫియుల్లా ఖాన్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద

జిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు

## శ్రీనిధి జన్మదిన వేడుకలు

కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో అంగరంగ వైభవంగా వేడుకలు




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, ఇస్రోజీవాడిగ్రామానికి చెందిన హారిక--నరేష్ దంపతుల పుత్రిక శ్రీనిధి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారి శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారి శ్రీనిధి కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. వేడుకలకు హాజరైన బంధువులు, స్నేహితులు చిన్నారి శ్రీనిధితో ఆప్యాయంగా గడుపుతూ సందడి చేశారు. చిన్నారి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో ఇస్రోజీవాడి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని చిన్నారి శ్రీనిధిని ఆశీర్వదించారు.

## ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ సమావేశాలలో శాసనసభాపతిపై అసభ్యకర పదజాలం ఉపయోగించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలని, అసెంబ్లీ సాక్షిగా సభాపతికి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సును విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## లబీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జ్ బాజిరెడ్డి జగన్



**ఇందల్వాయి, సెప్టెంబర్ 08, (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణులు మండిపడ్డాయి. బీఆర్ఎస్ జిల్లా ఇన్ఛార్జ్ బాజిరెడ్డి జగన్ నేతృత్వంలో మండల కేంద్రమైన ఇందల్వాయిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ?కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు చొక్కాలకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇండియన్ పెట్రోల్ పంప్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలను, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పటికైనా విచక్షణ కలగాలని, ప్రజల ప్రయోజనాలను కాపాడేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ?పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపుమేరకు గత 7-8 రోజులుగా మండలంలో నిరసనలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు, యువతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, రాష్ట్ర నాయకులు పాశంకుమార్, రమాకాంత్, జగన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి దాసు, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య, మాజీ ఎంపిటిసి చింతల దాసు, మారంపల్లి సుధాకర్, రాము, మోహన్ నాయక్, నామాల గంగాధర్,శ్రీనివాస్, కిషన్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్ కు వర్క్ షాప్ కు సన్నద్ధం కావాలి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి )** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ గారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ అభియాన్ లో భాగంగా ఈ రోజు ఎల్లారెడ్డి పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు బాలకిషన్,జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ మాట్లాడుతూ.. మోదీజీ గత 25 ఏళ్లలో ప్రజలకు అందించిన సేవలు, చేపట్టిన పథకాలు ప్రతి ఒక్క పౌరునికి, ప్రతి ఇంటికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అభియాన్ లక్ష్యం మోదీ గత 25 ఏళ్లలో చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని సమాజంలోని ప్రతి వర్గానికి తీసుకెళ్లడమేనని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీను, కార్యదర్శి బి. శివ, సీనియర్ నాయకులు బాలరాజు గారు, మల్లయ్య , యువ నాయకులు జె. శివ తదితరులు పాల్గొన్నారు.

## షాద్నగర్ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలి

-- ఫిర్యాదు చేసిన బారాస నేతలు



**సదాశివనగర్, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల బారాస నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చావుకోరినందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్. మీద కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో టిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన కెసిఆర్ పై ఎమ్మెల్యే అంజిత వాక్యాలు చేయడం ఆయన అవేకానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని వారి ఆరోపించారు తమ ఫిర్యాదు పై కేసు నమోదుచేసి ఎమ్మెల్యే ని అరెస్ట్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. జిల్లా పరిషత్ మాజీకోఆప్షన్ సయ్యద్ మొయినుద్దీన్. స్థానిక మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి. నాయకులు మర్కంటి బుచ్చయ్య దొడ్ల రవి. దాకయ్య శ్రీకాంత్. నర్సారెడ్డి. భైరవరెడ్డి. బాలెడ్డి. అల్తాఫ్. తదితరులు పాల్గొన్నారు.

# 12న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోవాలి

. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య విజ్ఞప్తి




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఈ నెల 12న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ వివాదం వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఫిజియోథెరపీ సేవలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకం

వరల్డ్ ఫిజియోథెరపీ డే కార్యక్రమం లో పోలీస్ కమీషనర్ సాయిచైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందని పోలీస్ కమీషనర్ సీపీ సాయిచైతన్య అన్నారు. నిజామాబాదు జిల్లా ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో వరల్డ్ ఫిజియోథెరపీ డే వేడుకలకు సీపీ సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అనంతరం వరల్డ్ ఫిజియోథెరపీ డే ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఫిజియోథెరపీ రంగంలో నిపుణులు అందిస్తున్న సేవలను అభినందించారు.ప్రమాదాలు , గాయాలు , శస్త్రచికిత్సలు , కీళ్ల,కండరాల సమస్యలు , నడకకు సంబంధించిన ఇబ్బందులు తదితర సమస్యల నుంచి కోలుకోవడంలో ఫిజియోథెరపీ చికిత్స ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుత జీవన విధానంలో శారీరక శ్రమ తగ్గిపోవడం , ఎక్కువ సమయం కూర్చుని పనిచేయడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలతో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో తగినంత శారీరక వ్యాయామం , నడక ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు , ఫిజియోథెరపిస్టులు , ఆరోగ్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఫిజియోథెరపీ రంగంలో సేవలందిస్తున్న నిపుణులు, వైద్యులు మరియు సిబ్బందికి వరల్డ్ ఫిజియోథెరపీ డే శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వైద్య రంగానికి చెందిన నిపుణులు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం ఇచ్చినటువంటి దాతలకు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు మేయర్ ఉమా రాణి , అధ్యక్షులు డాక్టర్ శివకుమార్ ఫిజియోథెరపీ , వైస్ ప్రెసిడెంట్ అశ్విని జోషి , జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్, డాక్టర్ కీర్తి గుప్తా, ఫిజియోథెరపిస్టులు , వైద్యులు , ఆరోగ్య సిబ్బంది , విద్యార్థులు , నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎంపల్లి ప్రమోద్ కుమార్ పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణను కొనియాడారు. పోలీస్ శాఖ కోసం సేవలందించిన ప్రతి పోలీసు సిబ్బంది సేవలను శాఖ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. అనంతరం ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , మల్లేశం, టౌన్ సిఐ శ్రీనివాసరాజ్, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రపాటి శ్రీను, పోలీస్ అధికారులు , సిబ్బంది , ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులు , బంధువులు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

# ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు

బీబీ నగర్ లో ఎయిమ్స్ ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. భువనగిరి జిల్లా బీబీ నగర్లో గల ఎయిమ్స్ ( ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మొత్తం 750 బెడ్ లతో నిర్మిస్తున్న ఎయిమ్స్ లో ప్రస్తుతం 260 అందుబాటులో ఉన్నాయన్నారు. మరో ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రధానంగా కేవలం పది రూపాయల ఫీజుతో ఏడాదిపాటు ఓపీ పొందవచ్చన్నారు. అలాగే ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అయితే ఒకరోజుకు బెడ్ ఛార్జీ కేవలం రూ.35 తీసుకుంటారన్నారు. కావున పేద మధ్య తరగతి కుటుంబాల వారు వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 25 ప్రధాన విభాగాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. దీర్ఘ కాలిక వ్యాధులు, అత్యవసర వైద్యం కావలసిన వారు ఎయిమ్స్ లో చికిత్స పొందాలన్నారు. అవసరమైన వారు తమను సంప్రదిస్తే రిఫర్ చేస్తామని తెలిపారు.

# నగరంలో ధర్నా చౌక్ లో బీ ఆర్ ఎస్ మహిళా నేతల ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నిలయమైన అసెంబ్లీ ఆవరణలో మహిళా ప్రజాప్రతినిధులపై దాడి జరగడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.మహిళా ఎమ్మెల్యేలపై దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మహిళా ప్రజాప్రతినిధు లకు రక్షణ కల్పించాలి -- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతుకిరణ్, మాజీ కార్పొరేటర్లు విశాలిని రెడ్డి, సిర్ప సువర్ణ, మంజుల యాదవ్, చింతకాయల అలేఖ్య,గంగ ,సంధ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే రాజీనామా చేయాలి

. . కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

. . కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ ఎస్ ఎమ్మెల్సీతాతా మధు వెంటనే రాజీనామా చేయాలని కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఉద్దేశ్య పూర్వకంగా చేసిన చేసిన అనుచిత వ్యాఖ్యల వెనుక మాజీ సీఎం కేసీఆర్ ప్రోద్బలం ఉందని, కేసీఆర్ ను, ఎమ్మెల్సీ తాత మధును వెంటనే ఎస్సీ, ఎస్టీ?అట్రాసిటీ చట్టం ప్రకారం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుల ప్రోత్సాహంతో, ప్రోద్బలంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ దళిత నేత గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ ని,వాళ్ళ దివంగత అమ్మను బూతులు తిడుతూ దుర్భాషలాడడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆధిపత్య కుల అహంకారంతో అసెంబ్లీ దళిత స్పీకర్ ను బహిరంగంగా అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ పదవి నుండి శాశ్వతంగా అనర్హుడిగా ప్రకటించాలని తెలిపారు. ఎర్రవెల్లి ఫాం హౌస్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్ ఎపీ సమావేశం లో ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను రెచ్చగొట్టి అసెంబ్లీ కి పంపి ఎమ్మెల్సీ తాతా మధుతో స్పీకర్ ను బూతులు తిట్టించిన మాజీ సీఎం కేసీఆర్ పై కూడా ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కేసు నమోదుచేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, ఈఆర్ వో కో ఆర్డినేటర్ అబ్దుల్ వహీద్,టౌన్ డిసిసి ఉపాధ్యక్షులు సలీం, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్, ఎర్రం గంగాధర్, కో ఆప్షన్ మెంబర్ బొబ్బిలి మురళీ, సకినాల శివ ప్రసాద్, జిల్లెల రమేష్, అమరాజు, సాయి బసవ, వహీద్, అపర్ణ, ఆకుల శ్రీశైలం, మల్లేష్ యాదవ్, బండారు రమేష్, మహమ్మద్ సముద్దీన్, సయ్యద్ అర్షద్, షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం.



ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 8 ముప్కాల్ వినాయక చవితి పండుగను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న మండపాల నిర్వాహకులు, యువకులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో పోలీసుల ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ముప్కాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిరణ్ పాల్ తెలిపారు. ఈ సమావేశం సెప్టెంబర్ 9న బుధవారం ఉదయం 10 గంటలకు ముప్కాల్‌లోని జి ఎన్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ఆర్మూర్ ఏసీపీ, ఆర్మూర్ రూరల్ సీఐ హాజరై గణేష్ మండపాల నిర్వాహకులకు పండుగ నిర్వహణకు సంబంధించిన సూచనలు, మార్గదర్శకాలను అందించనున్నట్లు తెలిపారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కిరణ్ పాల్ కోరారు. ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న ప్రతి మండప నిర్వాహకుడు, సంబంధిత యువకులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# కారేగాం తండా సర్పంచ్ డాక్టర్ రమావత్ లాల్‌సింగ్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కారేగాం తండా గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తూనే ఉన్నత విద్యను కొనసాగించి పీహెచ్‌డీ సాధించిన డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగంలో "సమకాలీన హిందీ ఉపన్యాస్ మే సాంప్రదాయిక్ సంఘర్ష్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన ఆయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన 85వ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, భారతీయ బయోటెక్నాలజీ చైర్మన్ డా.కృష్ణ మిలా, విసి మొగలయ్య చేతుల మీదుగా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ డాక్టరేట్‌ను స్వీకరించారు. ఒకవైపు గ్రామ సర్పంచ్‌గా ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూనే, మరోవైపు ఉన్నత విద్యను కొనసాగించి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సర్పంచ్ బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నత విద్యలోనూ రాణించి డాక్టరేట్ సాధించడం ద్వారా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ యువతకు స్ఫూర్తిగా నిలిచారని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యా రంగంతో పాటు ప్రజాసేవలోనూ మరింతగా కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ సాధించిన ఈ ఘనత కారేగాం తండా ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు పేర్కొంటూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మెడికవర్ ఆసుపత్రిలో మెదడు, నరాల వ్యాధులకు మెరుగైన వైద్యం

. . . న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాదిత్య, న్యూరో ఫిజిషియన్ డా. మొహసీన్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** మెదడు, నరాల సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ప్రత్యేక న్యూరో సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అనుభవజ్ఞులైన న్యూరో వైద్య నిపుణుల న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాదిత్య, న్యూరో ఫిజిషియన్ డా. మొహసీన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో రోగులకు సమగ్ర వైద్య సేవలు అందుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదడు, వెన్నుపాము, నరాల సంబంధిత వివిధ సమస్యలకు ఆధునిక వైద్య విధానాలతో చికిత్స అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్, మెదడులో రక్తస్రావం, బ్రెయిన్ ట్యూమర్స్, అన్యూరిజమ్స్, మూర్ఛ, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, నరాల నొప్పులు, వెన్నుపాము సంబంధిత సమస్యలు తదితర వ్యాధులకు అవసరమైన నిర్ధారణ, వైద్య చికిత్స , శస్త్రచికిత్స సేవలు అందుబాటులో తమ ఆసుపత్రిలో ఉన్నాయని వైద్యులు తెలిపారు. స్ట్రోక్ వచ్చిన సమయంలో ముఖం ఒక వైపుకు వంగడం, ఒక చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం లేదా అర్థం కాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని వైద్యులు సూచించారు. సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం, శాశ్వత వైకల్యం ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లో న్యూరో సంబంధిత అత్యవసర పరిస్థితులకు అవసరమైన ఆధునిక వైద్య సదుపాయాలు, డయాగ్నస్టిక్ సేవలు, క్రిటికల్ కేర్ మరియు నిపుణుల వైద్య బృందం అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. నిజామాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు న్యూరో సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లోనే నిపుణుల న్యూరో వైద్య సేవలను పొందవచ్చని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి పాలాభిషేకం చేశారు.

ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్08 :. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు



ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయిందని నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ కి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను అడ్డుకుని అరెస్టు చేయడం పట్ల మండిపడ్డారు. వెంటనే ఆరు గ్యారంటీలు 420హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షులు శ్రీ రామ్, కౌన్సిలర్ ముషీర్ బాబా, పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి కౌన్సిలర్ దాము కౌన్సిలర్ ఆదినారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి ఆడబిడ్డకు హకీం తాత కిట్.

కెసిఆర్ కిట్ కు ప్రత్యామ్నాయంగా తనవంతు సహాయం
బాజిరెడ్డి చేతులు మీదుగా అందజేత



పోతంగల్. పేద కుటుంబాల్లో తొలి కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో సామాజిక సేవకుడు డాక్టర్ ఎం ఏ హకీమ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పోతంగల్ మండలం జల్లా పల్లి ఫారం గ్రామానికి చెందిన హకీం తొలి ఆడబిడ్డకు 'హకింతాత కిట్ ' పేరుతో రూపాయి అయిదు వేల నగదు తో పాటు ఆడబిడ్డ తల్లిదండ్రులకు కొత్త దుస్తులు, శిశువుకు అవసరమైన వస్తువులతో కూడిన కిట్ ను అందజేస్తున్నారు. పోతంగల్ గ్రామంలో తొలి కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చిన దంపతులకు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాజిరెడ్డి చేతులమీదుగా ఈ కిట్ ను అందజేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలైన కెసిఆర్ కిట్ తరహాలో ప్రస్తుతం ఆ పథకం అందుబాటులో లేకపోవడంతో పేద కుటుంబాలకు తన వంతుగా అండగా నిలవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హకీమ్ తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన హకీం చిన్నతనంలో ఎన్నో కష్టాలను అనుభవించినాడు కాబట్టి పేదల కష్టాలను దగ్గరగా తెలుసుకున్న వ్యక్తిగా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుల మతాలకు అతీతంగా సేవలు అందించడంలో ముందుంటున్నారు. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. తన జన్మదినం సందర్భంగా ఇచ్చిన మాట మేరకు హకీం తాత కిట్ ప్రారంభించి తొలి ఆడబిడ్డ కుటుంబానికి అందజేశారు. కిట్ ను అందుకున్న తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ హకీంకు కృతజ్ఞతలు తెలుపుతూ దీవెనలను ఇచ్చినారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న హకీంకు బాజిరెడ్డి అభినందించినారు.

# బోధన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు దిష్టి బొమ్మ దగ్ధం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 08 :** స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం బోధన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులను అవమానిస్తూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం పట్ల మండిపడ్డారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు దాము, నాగేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాషా, కౌన్సిలర్లు ఆదినారాయణ, మీర్ గౌస్, జహీర్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పెద్ద మారుతి మందిరంలో ప్రత్యేక పూజలు..



**ప్రజాజ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 08..** శ్రావణమాస చివరి మంగళవారం సందర్భంగా బోధన్ పట్టణంలోని మారుతి మందిర్ లో ప్రత్యేక ఆకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి శివ ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు పర్యవేక్షణలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షం పొందారు.

# వరి పంటపై విషపూరిత రసాయనాల పిచికారీ..!



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 8:** వరి పంటకు నష్టం వాటిల్లేలా విషపూరిత రసాయనాలు పిచికారీ చేయడంతో పంటకు నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి మండలం సాంపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాంపల్లి గ్రామానికి చెందిన సంగీ గోపాల్ రైతు పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు పిచికారీ చేయడంతో వరి పంట దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. దీంతో వరి పైరు తీవ్రంగా దెబ్బతిని ఎండిపోవడం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై ఆరిఫ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. వరి పంటకు నష్టం జరిగిన విషయాన్ని గుర్తించిన పోలీసులు బాధిత రైతులకు ధైర్యం చెప్పడంతో పాటు ఘటనపై వివరాలు సేకరించారు. పంటకు సంబంధించిన అనుమానితులు ఎవరైనా ఉన్నారా అనే విషయమై రైతులను, స్థానికులను పోలీసులు విచారించారు. దుండగులు అర్ధరాత్రి విషపూరిత రసాయనాలు పిచికారీ చేయడంతో వరి పైరుఎండిపోయినట్లు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నిజామాబాద్‌లో మహారాష్ట్ర పోలీసుల హల్‌చల్

సీనియర్ అడ్వకేట్ ఇంట్లో నాలుగు గంటల పాటు సోదాలు.. జిల్లాలో చర్చనీయాంశంగా మారిన ఘటన





**నిజామాబాద్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 8** నిజామాబాద్: నిందితుడి కోసం మహారాష్ట్ర పోలీసులు నిజామాబాద్ నగరంలో చేపట్టిన సోదాలు తీవ్ర చర్చకు దారితీశాయి. నగరంలోని సుభాష్‌నగర్‌లో అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో నివసిస్తున్న రిటైర్డ్ డీఎస్పీ, సీనియర్ అడ్వకేట్ బి. మనోహర్ ఇంట్లో మహారాష్ట్రకు చెందిన పోలీసులు సుమారు నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ ఘటన ఈ నెల 28న రాఖీ పౌర్ణమి రోజున చోటుచేసుకోగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. మహారాష్ట్రలోని వార్ధా పోలీసులు మఫ్టీలో నిజామాబాద్‌కు వచ్చినారు. ఆర్‌డీ పటేల్ బీడీ కంపెనీ, బీడీ బ్రాండ్ 43 యజమాని హర్ష్ పటేల్ పోలీసులను వెంట తీసుకొచ్చినట్లు సమాచారం. ఎడపల్లికి చెందిన బీడీ కార్ఖానా టేకేదార్ అత్వెల్లి శ్రీనివాస్‌పై వార్ధా పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనివాస్ సీనియర్ అడ్వకేట్ మనోహర్ ఇంట్లో ఉన్నారనే సమాచారంతో మహారాష్ట్ర పోలీసులు అక్కడికి చేరుకున్నట్లు సమాచారం. పోలీసులు ఎలాంటి సెర్చ్ వారెంట్ చూపకుండా ఇంట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో అడ్వకేట్ మనోహర్ వెంటనే నిజామాబాద్ మూడో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పలువురు న్యాయవాదులు అక్కడికి చేరుకుని మహారాష్ట్ర పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడికి వచ్చిన వారు వార్ధా పోలీసులని నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. అనంతరం కోర్టు ఉత్తర్వులు లేకుండానే సీనియర్ అడ్వకేట్ మనోహర్ ఇంట్లో సుమారు నాలుగు గంటల పాటు పోలీసులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించినట్లు సమాచారం. అయితే చివరకు పోలీసులు వెతుకుతున్న నిందితుడు అత్వెల్లి శ్రీనివాస్ ఆ ఇంట్లో లేకపోవడంతో వార్ధా పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై న్యాయవర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సెర్చ్ వారెంట్ లేకుండా ఒక సీనియర్ న్యాయవాది ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారనే ఆరోపణలు నిజమైతే, ఇది చట్టపరమైన ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సామాన్యుల ఇళ్లలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే వారి పరిస్థితి ఎలా ఉంటుందనే చర్చ కూడా జిల్లాలో జరుగుతోంది. అయితే సోదాల కు సంబంధించి మహారాష్ట్ర పోలీసులు చూపించిన చట్టపరమైన ఆధారాలు, వారెంట్ వివరాలు, స్థానిక పోలీసులకు ఇచ్చిన సమాచారం వంటి అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

# ఈ నెల 10'న చలో హైదరాబాద్

**బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8 నిజామాబాద్** జిల్లా భీంగల్ మండలంలో టీజీఈ జేఏసీ నాయకులు జాన్ విల్సన్, గట్టు ఈశ్వర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు పరచకుండా దాచారం చేయడం ఈనెల 10వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీ జేఏసీ నాయకులు జాన్ విల్సన్, గట్టు ఈశ్వర్ లు ఓ ప్రకటనలో కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లైన 2023 నుండి మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని, ఉద్యోగులు , పెన్షనర్ లో పెండింగ్ బిల్లులకు సంబంధించి ప్రతినెల 2000 కోట్లు చొప్పున చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, న్యూ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రభుత్వం హామీలు ఇచ్చి ఇంకా అమలు కానీ మిగిలిన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలనే కార్యాచరణతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టీజీ జెఏసి ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దఫాలుగా ఉద్యమ కార్యక్రమాలు చేయడం జరిగింది కానీ ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేయడమే కాకుండా చర్చల పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వం ఇప్పటికైనా నాన్చే దోరనితో కాకుండా పూర్తిస్థాయిలో హామీ ఇచ్చి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది చలో హైదరాబాద్ కార్యక్రమం కంటే మొదలే జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి మీరిచ్చిన హామీలు అన్ని ముఖ్యంగా పి ఆర్ సి ,డి ఏ లు అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల లో సంబరాలు చేసేలా ఉండాలని అన్నారు. పదవ తారీకు లోపు సమస్యలన్నింటినీ పరిష్కరించుకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి,ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. 8 అడుగుల కంటే తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలను మాత్రమే బాసర గోదావరిలో నిమజ్జనానికి అనుమతిస్తామ ని,అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను ఉమ్మెడ వద్ద నిమజ్జనం చేయాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు,వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తి పాటలు,భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. ఇతరులను కించపరిచేలా అసభ్యకరంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా యువతను ప్రోత్సహిస్తూ పర్యావరణ హితానికి పాటుపడాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా విడనాడితే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు,వదంతులను నమ్మకూడదని,ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని,?ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలు,?ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. సామాజిక మాధ్యమాల పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ,అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవా లని,వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. కాగా వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్,లైటింగ్ వ్యవస్థ,అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ,పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని అవగాహన కల్పిస్తూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ఏసీపీలు ప్రకాష్,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, మస్తాన్ అలీ, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గడ్కోల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ ల పంపిణీ



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న గడ్కోల్ నందు గ్రామ సర్పంచ్ శ్రీమతి సంద్ర లతా శంకర్ చేతుల మీదుగా విద్యార్థులకు షూ లు, సాక్సులు పంపిణీ చేయడం జరిగింది ప్రాథమిక పాఠశాలలోని 118 మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా షూస్ సాక్సులు పంపించిందని, త్వరలో విద్యార్థులకు బ్యాగులు, టై బెల్టులు మరియు రెండు జతల యూనిఫామ్ లు కూడా ప్రభుత్వ ద్వారా వస్తాయని ప్రధానోపాధ్యాయులు చిలుక శ్రీనివాస్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి వీడిసి అధ్యక్షులు సంతోష్ రెడ్డి,వార్డ్ సభ్యులు హేమంత్,గంగాధర్, యువ నాయకులు శంకర్ , సుద్దపల్లి శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలు

మహాలక్ష్మి -- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?2,500 ఆర్థిక సహాయం, ?500కే గ్యాస్ సిలిండర్ రైతు భరోసా -- రైతులకు ఎకరాకు ?15,000 పెట్టుబడి సాయం, కౌలు రైతులకు కూడా మద్దతు గృహజ్యోతి -- ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు -- ఇల్లు లేని వారికి ఇల్లు, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం యువ వికాసం -- విద్యార్థులు, యువతకు విద్యా మరియు ఉపాధి అవకాశాల కోసం ?5 లక్షల వరకు సహాయం చేయూత -- వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులకు పెన్షన్ పెంపు ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కోరడం జరిగింది. ప్రజల హక్కుల కోసం... హామీల అమలు కోసంమా పోరాటం కొనసాగుతుంది సిరికొండ మండలం దీ=ా నాయకులు పాల్గొనడం జరిగింది సొసైటీ మాజీ చైర్మన్ గంగారెడ్డి గారు భూషణ్ రెడ్డి అన్సార్ సిరికొండ సర్పంచ్ సాయి చరణ్ రామడుగు సురేందర్ చిన్న గంగారెడ్డి మాజీ సర్పంచ్ రాజారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్ మాజీ సర్పంచ్ దాస్ మైలారం దయానంద్ రావట్ల మాజీ సర్పంచ్ రాజారెడ్డి తోట రాజేందర్ అజ్మీర జగన్ మైలారం సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికి, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి యావత్ మహిళా లోకాన్ని అవమానించారు. ఇది గౌరవ సభ కాదు 'కౌరవ సభ'.. రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు. దాడికి గురైన మహిళా ఎమ్మెల్యేలపైనే రివర్స్ కేసులు పెడతారా? ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా తయారైంది పోలీసుల తీరని మాజీ మంత్రి హరీ?ష్ రావు అరోపించారు. స్పీకర్ పట్ల మాకు పూర్తి గౌరవం ఉంది.. మా సభ్యుడు క్షమాపణ చెప్పినా కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఒకే తప్పుకు ఎన్ని శిక్షలు వేస్తారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. దళితులపై కాంగ్రెస్కు నిజంగా ప్రేమ ఉంటే.. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది? అంబేద్కర్ విగ్రహానికి తాళాలు ఎందుకు వేశారని ప్రశ్నించారు. మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ కి ముందుగా ధన్యవాదాలు. మహిళా శాసనసభ్యుల మీద జరిగిన దాడిని పోలీసులు పరిశీలిస్తారని మంత్రి శ్రీధర్ బాబు గారు చెప్పడం విడ్డూరంగా ఉంది. శ్రీధర్ బాబు కి కూడా అక్కాచెల్లెళ్లు ఉన్నారు.. సొంత అక్కాచెల్లెళ్ల మీద ఇలాంటి దారుణమైన దాడి జరిగితే కేవలం పరిశీలిస్తాం అని సరిపెట్టుకుంటారా. ఆయన నుంచి కనీస సానుభూతి, విచారం ఆశించాం కానీ అది జరగలేదు. మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పై మగ పోలీసులు దాడి చేశారు, ఆమె గొంతు పిసికారు.. ఇదంతా వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మరో మాజీ మంత్రి, మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రి చీర లాగడంతో ఆమె కన్నీరు పెట్టుకున్న దృశ్యాలను మనమంతా చూశాం. ఇంత దారుణం జరిగినా ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరగలేదు. సీపీకి, పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే.. న్యాయం చేయాల్సింది పోయి, దాడికి గురైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి గారి మీదే రివర్స్ కేసులు నమోదు చేశారు. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా తయారైంది పోలీసుల తీరు. ఇది కేవలం బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి కాదు, రాష్ట్రంలోని యావత్ మహిళా లోకంపై జరిగిన దాడి. వాళ్లను తీవ్రంగా కించపరిచారు. ఇదెక్కడి పద్ధతి స్పీకర్ గారు. మీరే మమ్మల్ని



కాపాడాలి, మీరే మా రెస్క్యూకి రావాలి. ఈ అసెంబ్లీ ఇప్పుడు గౌరవ సభ కాదు, కౌరవ సభగా మారిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడిలా మారారు. ఆనాడు మహాభారతంలో కౌరవులకు పట్టిన గతే, ఈరోజు కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుంది. స్పీకర్ గారు, మీరంటే మాకు ఎంతో గౌరవం. వ్యక్తిగతంగా మీ పట్ల మాకు ఉన్న గౌరవాభిమానాలు ఎంతటివో మీ మనసుకు కూడా తెలుసు. నిన్న జరిగిన ఘటనలో మా సభ్యుడు తాతా మధు ఆ మాటలను స్పీకర్ ని ఉద్దేశించి అనలేదని స్పష్టం చేశారు. ఒకవేళ అలా భావించి ఉంటే ఆ పదాలను విత్డ్రా చేసుకుంటున్నానని, విచారం వ్యక్తం చేస్తున్నానని లిఖితపూర్వకంగా మీడియా ముఖంగా క్షమాపణలు కూడా చెప్పారు. మీరంటే మాకు ఎనలేని అభిమానం. మీరు నొచ్చుకుని ఉంటే పార్టీ తరఫున మేం కూడా విచారం వ్యక్తం చేస్తున్నాం. సభ్యుడు సారీ చెప్పినా, విచారం వ్యక్తం చేసినా.. కక్షపూరితంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఒక తప్పుకు ఎన్ని శిక్షలు వేస్తారో వేయండి, అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈ ప్రభుత్వానికి దళిత, గిరిజనుల మీద నిజంగా అంత ప్రేమే ఉంటే.. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ను ఎందుకు అమలు చేయడం లేదు.. జాతి గర్వపడేలా నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి తాళాలు ఎందుకు వేశారు.. రేవంత్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదని అయన అన్నారు.

# బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి దారుణం

## మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్ర ఆగ్రహం

**హుస్నాబాద్** తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా నాయకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తుంటే వారిని పోలీసులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా పోలీసులు దురుసుగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు.అసెంబ్లీ సాక్షిగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి ప్రవర్తన జరగడం తెలంగాణ సమాజం సిగ్గుపడే విషయం. మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒకవైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూనే మరోవైపు మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులతో ఇలా వ్యవహరించడం ఏ విధమైన మహిళా గౌరవం? అని సతీష్ కుమార్ ప్రశ్నించారు.మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ప్రతి మహిళా సమాజం స్పందించాలి:మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటన కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన విషయం కాదని, ప్రజాస్వామ్యాన్ని, మహిళా గౌరవాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అంశమని సతీష్ కుమార్ అన్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ, గౌరవం




లేకపోతే రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఈ ప్రభుత్వం ఏ విధంగా భరోసా కల్పిస్తుందని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిని అడ్డుకోవడం ద్వారా మహిళల గొంతుకను కూడా అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ప్రజల్లోకి బీఆర్ఎస్ పోరుబాటకాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు చేపట్టామని సతీష్ కుమార్ తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు.హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన భారీ ధర్నా అనంతరం చేపట్టిన నిరసన ర్యాలీలో మహిళలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో ఎఖీఇఅ 2026

భారత్ తొలిసారిగా అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఎఖీఇఅ 2026 ఏడో ఎడిషన్ సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది.35కు పైగా దేశాల నుంచి 1,500 మందికి పైగా ప్రతినిధులు, డెవలపర్లు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, టెక్నాలజీ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఏఐ, ప్రాప్‌టెక్, సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భవిష్యత్ నగరాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.భారతీయ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ప్రపంచ మార్కెట్లు, పెట్టుబడిదారులతో అనుసంధానించడమే సదస్సు ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సుతో పాటు ప్రాప్‌టెక్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో కూడా నిర్వహించనున్నారు.

## వేములవాడలో భక్తజన సంద్రం:

**బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు..**

**1.18 లక్షల మంది భీమేశ్వరుడి దర్శనం**

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. సోమవారం నుంచి దాదాపు 1,18,776 మంది భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ సన్నిధి మహిళా భక్తులతో కిటకిటలాడుతోంది. నిన్న ఉదయం ప్రారంభమైన రద్దీ అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగగా, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు, ఒడిబియ్యం, చీర-సారె, బెల్లం, సాక, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు.బద్ది పోచమ్మను లక్ష మందికి పైగా దర్శించుకుంటారని అధికారులు అంచనా వేశారు.అధికారుల నిరంతర పర్యవేక్షణ-పటిష్ట బందోబస్తు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప్ నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో ఉంటూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.?క్యూలైన్లు, బోనాల సమర్పణ ప్రాంగణాలు, పట్నాలు, నైవేద్యాల సేకరణ కేంద్రాల వద్ద తోపులాటలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

**మేడ్చల్ :** హకీంపేట్ దాటిన తర్వాత కేటీఆర్ తో పాటు హరీష్ రావు మరియు పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ప్రతి ఒక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిచారు. పోలీసుల తీరుకు నిరసనగా కేటీఆర్ మరియు పార్టీ నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ గుండాలను, నగర బహిష్కరణ చేసిన రౌడీలను, పోలీసులు దగ్గరుండి కెసిఆర్ ఫామ్ హౌస్ మీదకి పంపుతున్నారు. కానీ, మా ఇంటికి నేను వెళ్తే నాతో పాటు మా పార్టీ సభ్యులను ఆపుతున్నారు. పోలీసులే దగ్గరుండి కేసీఆర్ ఇంటిపైన దాడికి తోవ చూపిస్తున్నారు. బారికేట్లు పెట్టి మరి కాంగ్రెస్ గుండాలను పంపుతున్నారు. కేసీఆర్ ఇంటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను, ఎమ్మెల్యేలను పంపిస్తున్నారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన భారీ జనాలను కూడా కేసీఆర్ గారి ఇంటివరకు పంపిస్తూ మా పార్టీ నేతలను అడ్డుకుంటున్నారు. ఇదేక్కడి న్యాయం? కేసీఆర్ గారికి ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగమే తీసుకోవాలి. ఆయన ఇంటిపై ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండం అవుతదని అన్నారు. ఆ తరువాత జరిగే పరిణామాలకి బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే వహించాల్సి వస్తుంది. లక్షల మంది రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతల సమస్యగా మారకముందే పోలీసులు ప్రభుత్వానికి వంతపడడం ఆపాలి. పోలీస్ అధికారులు ఈరోజు కాంగ్రెస్ గుండాలకు దారి చూపించి తప్పుకుంటూ మంటే వదిలిపెట్టేదే లేదని అన్నారు.

## నేరాల నియంత్రణ కోసం డ్రోన్ నిఘా

**నెల్లూరు:** జిల్లా వ్యాప్తంగా పోలీసులు నేరాల నియంత్రణ కోసం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ నిఘాను నిర్వహిస్తున్నారు. పట్టణ, గ్రామ శివారు, సముద్ర తీర ప్రాంతాలలో ఆధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో జూదం, మద్యం సేవించడం తదితర నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి డ్రోన్ పర్యవేక్షణను మరింత విస్తృతంగా అమలు చేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం.



**రెంజల్, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డిఎం ప్రవీణ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి మండల స్థాయి అధికారుల పనితీరు గ్రామాల లో పేరుకుపోయిన సమస్యల పట్ల ఆరదిశారు. ఇందులో భాగంగా సాటాపూర్ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లచ్చువార్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీలో స్థానిక గ్రామ సర్పంచ్ లకు సమాచారం ఇవ్వకుండా ఎవరికి వారే పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వ కార్యాలయల లకు సందర్శించే సర్పంచులకు కనీస గౌరవం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీలా సర్పంచ్ యోగేష్ మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ లో పూర్తి బాధ్యతతో కూడిన ఏ ఈ లేకపోవడం వలన రైతుల సమస్యలు తీరుకపోతున్నాయని గుర్తు చేశారు. వీరన్న గుట్ట సర్పంచ్ ఏత్తరి మాధవి సాయిలు మాట్లాడుతూ గ్రామములో మైనార్టీ కాలనీలో డ్రైనేజీలు లేక మురికి నీరు రోడ్లను తలపిస్తున్న నేపథ్యంలో అధికార దృష్టికి చేర్చిన కాలయాపన చేస్తున్నారని తెలిపారు. తాడ్ బిలో సర్పంచ్ తెలంగాణ శంకర్ మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహించే పుష్కరాలకు సౌకర్యాల నిమిత్తం నిధులు మంజూరు చేపట్టాలని కోరారు. కళ్యాపూర్ సర్పంచ్ రెమ్మ భానుచందర్ మాట్లాడుతూ రానున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఏర్పడిన గుంతలు పూడ్చడానికి మొరము అనుమతి ఇవ్వాలని తాహసిల్దార్ ను కోరామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ 45 రోజులకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో గ్రామాలలో సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత మండల స్థాయి అధికారుల దృష్టికి చేసి సత్వరమే పరిష్కరించుకోవాలని గ్రామ సర్పంచ్ ల ను సూచించారు. సర్పంచులు తెలిపిన గ్రామ సమస్యల వినతులు దృష్టిలో పెట్టుకొని సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వారణాసి కమలాకర్, మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కలిపె రవీందర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్, హౌసింగ్ ఏఈ సాయికిరణ్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్, మండల పరిధిలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# క్యాన్సర్‌పై సమరశంఖం.. లయన్స్ క్లబ్



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో భీంగల్--వేముగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంపు విజయవంతం 200 మందికి పైగా ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు.. విశేష స్పందన భీంగల్: క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిని ముందస్తు దశలోనే గుర్తించాలనే లక్ష్యంతో భీంగల్--వేముగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంపు విజయవంతమైంది. భీంగల్‌లో నిర్వహించిన ఈ శిబిరానికి మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణుల బృందం ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిపై సూచనలు అందించింది. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వైద్యులు ప్రజలకు వివరించారు.

ఆరోగ్యంపై అవగాహనకు పెద్దపీట

క్యాన్సర్‌పై భయపడకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ముఖ్యంగా మహిళలు, పురుషులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు.

**లయన్స్ క్లబ్‌కు అభినందనలు**

ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు క్యాంపు నిర్వహించడంపై స్థానికులు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. క్యాంపు విజయవంతానికి సహకరించిన వైద్య బృందం, ఆరోగ్య సిబ్బంది, అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు మరియు శిబిరానికి హాజరైన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం.. సేవే లక్ష్యంగా.. లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలకు స్థానికుల నుంచి ప్రశంసలు లభించాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్,డా. అలేఖా -- రేడియాలజిస్ట్
డా. ప్రశాంత్ -- డి ఎం ఓ
డా. మన్విత -- డి ఎం ఓ
డా. జ్యోతి -- డి ఎం ఓ
ఎం.ఎస్. బి. సాయి బిందు రెడ్డి -- పీహెచ్ఎం ఆర్ సి జ్ఞాన సాగర్ రెడ్డి, రివిజన్ కోఆర్డినేటర్ సుధీర్ బాబు, రాజన్న, జీవన్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడుపురేందర్, ప్రోగ్రాం చైర్మన్ పురస్తూబద్రి, కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు హన్మండ్లు, ప్రసాద్ రావు, సభ్యులు గోవర్ధన్, గాండ్ల సాగర్, బర్ల గంగా సాగర్ లింబాద్రి భూక్య, రమేష్ దని, పడాల అఖిల, అరుణ్, వెంకటేష్, ర్యాడ శ్రీనివాస్, సుధాకర్, తదితరులు సభ్యుల పాల్గొన్నారు.